

# ఉచ్చు

శైలకుమార్

శ్రీపతి మనసు నిండా పొంగి పొర్లుతున్న బాధ... ఒళ్ళంతా ఎవరో సూదులతో గుచ్చుతున్నట్లు, కాళ్ళూ చేతులూ కట్టేసి మండుటెండలో బండలమీద పారేసినట్లు అనిపిస్తోంది అతనికి. ఎన్నడూ అనుకోలేదు తా నిలా దెబ్బ తింటానని.

చూసేవాళ్ళకు కుర్చీలో కూర్చుని ప్రశాంతంగా కనిపిస్తున్నాడే కాని, అంతులేని సంచలనం అతని అంతరంగంలో. నారాయణ అన్న ఒకే ఒక్క మాట అంతగా బాధ పెడుతోంది అతన్ని.

"అనవసరంగా ఈ విషయాల్లో తలెందుకు దూరుస్తావు. నీ పని నువ్వు చూసుకో?" అన్నాడు నారాయణ.

అంతే. గాయాన్ని ముల్లుతో కెలికినంత బాధకు లోనవుతున్నాడు శ్రీపతి.

"అన్నయ్యా!" పిలిచింది అరుణ గుమ్మం దగ్గర నిలబడి వరండాలో కూర్చుని ఉన్న శ్రీపతిని.

పలకలేదు ఆలోచనలో ఉన్న శ్రీపతి.

"అన్నయ్యా!" మరి కొస్త గట్టిగా పిలిచింది.

"ఏమ్మా?" అన్నాడు తేరుకుని శ్రీపతి.

"కాఫీ కావాలా."

"వద్దు."

"అమ్మ గుడి కెళ్ళింది...నే తోడుగా వెళ్ళి తీసుకొస్తాను."

"అలాగే. ఆ టేబుల్‌మీద సిగరెట్టు పెట్టె ఉంది...ఇవ్వమ్మా!"

సిగరెట్టు వెలిగించుకుంటూ వెళుతున్న అరుణ వంక చూసి నిట్టూర్చాడు శ్రీపతి. అరుణకు పెళ్ళి చేయాల్సిన బాధ్యత గుర్తొచ్చి హృదయం బరు వెక్కింది.

కుర్చీలో వెనక్కి వాలాడు శ్రీపతి. మళ్ళీ ఆలోచనలు నారాయణ చుట్టూ.

×× ×× ××

"ముదనష్టపు వెధవా! ఎట్లా బతుకుతావురా నువ్వు? మూడు పూటలా తిండి పెట్టి కాలేజీకి పంపిస్తూ ఉంటే చదువుకోవటానికి ఏం రోగం వచ్చిందిరా నీకు? పనికిరాని వాళ్ళతో కలిసి రోడ్లు కొలవటం తప్ప ఎట్లా బతకాలో ఎప్పుడన్నా ఆలోచించావట్రా అసలు!" కోపంతో ఊగిపోతూ అన్నాడు వీరభద్రం.

తన్నుకొని వస్తున్న కోపాన్ని, దుఃఖాన్ని అదిమి పట్టి మౌనంగా తప్పు చేసిన వాడిలా నిలబడ్డాడు నారాయణ.

వంటింటి గుమ్మం ముందు నిలబడి కోపంతో రెచ్చిపోతున్న భర్తను, మౌనంగా నిలబడ్డ తమ్ముడు నారాయణను చూస్తూ ఏమీ చెప్పలేక కళ్ళనీరు నింపుకుంటోంది శాంత.

"చేసేవన్నీ చేస్తూ, అడిగితే బెల్లం కొట్టిన రాయిలా అలా నిలబడతా వేం" నారాయణ మౌనం మరింత రెచ్చగొట్టటంతో అన్నాడు వీరభద్రం.

ఏదో తప్పుదన్నట్లు నారాయణను నైట్ కాలేజీలో చేర్పించాడే కాని, ఎప్పుడూ పట్టించుకోలేదు వీరభద్రం. ఇంటి పని మొత్తం నారాయణే చేసేవాడు. ఉదయం వీధి కొళాయినుంచి నీళ్ళు మోసుకు రావటంతో అతని దిన చర్య మొదలయింది. మార్కెట్టుకు వెళ్ళి రావటం, సరుకులు తీసుకు రావటం, అక్క శాంతకు ఇంటి పనిలో సహాయ పడటం, వీరభద్రానికి మధ్యాహ్నం భోజనం తీసుకు వెళ్ళటం, సాయంత్రం పాలు తీసుకు రావటం...అన్నీ నారాయణే చేసేవాడు.

ఇంటి పని సమస్తం చేయటం వల్ల, పుస్తకాలు లేకపోవటం వల్ల చదవలేక పోయాను-అని చెప్పాలనుకుని చెప్పలేకపోయాడు నారాయణ. కళ్ళెత్తి వీరభద్రాన్ని చూసి అక్కడనుంచి వెళ్ళడానికన్నట్లు మెల్లగా కదిలాడు.

"ఎంత పొగర్రా నీకు...సమాధానం చెప్పకుండా వెళ్తావా?"

ఆగిపోయాడు నాయాయణ. తల కొట్టేసినట్లుగా ఉంది అతనికి.

"తల్లీ తండ్రీ చస్తే తీసుకొచ్చి కూడు పెడుతున్నా మన్న విశ్వాసంకూడా లేదురా నీకు? జంతువులు నయం నీ కంటే, వెధవా!"

"మహయ్యా! నీవు నన్ను తీసుకొచ్చింది నా మీద జాలితో కాదు...నీ ఇంట్లో పని చేయటానికి ఓ మనిషి కావాలి కాబట్టి!" ఆవేశం ఆపుకోలేక అనేశాడు నారాయణ.

అంతే...నారాయణ చెంప పగిలింది. ఆ దృశ్యం ఊహించని శాంత వేగంగా వచ్చి వీరభద్రాన్ని వెనక్కి లాగింది.

"ఏమిటండీ! వయసొచ్చిన వాడిమీద చెయ్యి చేసుకుంటారా?" అంది ఏడుస్తూ.

"ఔనే వాడికి వచ్చింది వయ సే; బుద్ధి కాదు." విడిపించుకున్నాడు.

"మహయ్యా! మీ ఇంట్లో ఉన్నాననే కదా ఇంత అవమానం చేశారు. ఇకనుంచీ మీ కా అవకాశం రాదు." ఏదో నిర్ణయించుకున్న వాడిలా ఇంటి బయటికి నడిచాడు నారాయణ.


"వెళ్ళరా! కూటి కోసం మళ్ళీ ఈ గడప తొక్కావో..."

"ఆ అవసరం రాదు." నిశ్చయంగా చెప్పి వీధిలోకి వచ్చేశాడు నారాయణ.

తమ్ముడూ అంటూ ఏడుస్తూ కూలబడింది శాంత.

అప్పటికి శాంతించింది వీరభద్రం మనసు. వయసొస్తున్న తన కూతురు నారాయణ పట్ల ఇష్టాన్ని పెంచుకొంటూందని పసికట్టాడు ఆయన. కూతురి ఇష్టం పెరిగి పెద్దది కాకముందే ఆస్తిపాస్తులు లేని నారాయణను వదిలించుకోవాలని...ఆ ప్రయత్నంలో విజయం సాధించాడు వీరభద్రం.

"అదిరా జరిగింది!" శ్రీపతి మొహంలోకి చూ



స్తూ బాధగా చెప్పాడు నారాయణ.

శ్రీపతి మౌనంగా ఆలోచిస్తూండిపోయాడు. పార్కులో కూర్చుని ఉన్నారు ఇద్దరూ. నారాయణ, శ్రీపతి మంచి స్నేహితులు. ఆ మధ్యనే శ్రీపతికి మున్సిపలు ఆఫీసులో ఉద్యోగం వచ్చినా, వారి స్నేహానికి ఏ భంగమూ రాలేదు.

"వచ్చేశాను కానీ, ఇప్పు డేం చెయాలో తెలీటం లేదురా?"

"ఏదో ఒకటి చేద్దూలే! దిగులు పడకు...నేను లేనా?" నారాయణ చేతిలో చేయి వే ిన ధైర్యం చెబుతూ అన్నాడు శ్రీపతి.

కృతజ్ఞతగా చూశాడు శ్రీపతివైపు నారాయణ.

"పద...ఈ రాత్రికి నా ఫ్రెండు రూములో పడు కుందువు కాని. రేపటికల్లా ఏదో ఆలోచిస్తాను" అన్నాడు శ్రీపతి లేస్తూ.

"నీకు భారం అవుతున్నాను." నారాయణ గొంతులో దైన్యం.

"ఒరేయ్! ఆ మాత్రం చెయ్యకపోతే ఇక మన స్నేహం ఎందుకు?"

ఇద్దరూ కదిలారు ఆ పార్కు నుంచి. నారాయణను స్నేహితుడి గదిలో వదిలే ిన ఇంటికి వచ్చాడు శ్రీపతి.

ఆ రాత్రంతా నారాయణ విషయమే ఆలోచిస్తూం డిపోయాడు.

ఉదయం తొమ్మిది గంటలప్పుడు వచ్చి శ్రీపతి చెప్పిన విషయం విని ఆశ్చర్యపోయాడు నారాయణ. "అయినా, టీ స్టాలా? ఏదైనా చిన్న ఉద్యోగం చూడు, శ్రీపతి!"

"ఉద్యోగాలు అంత తేలికగ్గా దొరకటం. టీ స్టాలని నువ్వేమీ ిగ్గుపడాల్సిన పని లేదురా. టీలో చాలా లాభం ఉంటుంది. నా మాట విను! నువ్వు చేయవల ిందల్లా టేబులు ముందు కూర్చుని డబ్బు వసూలు చేసుకోవటమే!" నచ్చ చెప్పాడు శ్రీపతి.

"దానికైనా పెట్టుబడి కావాలిగా?"

"అవన్నీ నేను ఆలోచించాను. బజారులోని ఓ మంచి సెంటరులో ఒక చిన్న షాపు మొన్ననే ఖాళీ అయింది. వాడూ నా స్నేహితుడే. నాకైతే అడ్వాన్సు లేకుండా ఇస్తానన్నాడు. ఇక పెట్టుబడికి ఆరేడు వందలు కావల ిన ఉంటుంది. ప్రయత్నిద్దాం."

"అలాగే నీ ఇష్టం." అయిష్టంగానే ఒప్పుకున్నడు నారాయణ.

మరో రెండు రోజుల్లో బజారు వీధిలో నారాయణ చేత టీ స్టాలు పెట్టించాడు శ్రీపతి. అన్ని ఏర్పాట్లూ శ్రీపతే చేశాడు.

కళ్ళ నిండా నీళ్ళతో శ్రీపతి చేతులు పట్టుకున్నాడు నారాయణ. "ఒరేయ్! నీవు లేకపోతే నే నేమయ్యేవాడిని?!"

స్నేహితుడి కళ్ళలోని కరుణకు కరిగిపోయాడు శ్రీపతి. ప్రేమగా నారాయణ భుజం తట్టాడు. తాను అతని కోసం అప్పు చేశానన్న భావంకూడా కలగలేదు శ్రీపతికి.

టీ స్టాలు ఉన్నది మంచి సెంటరు కావటంతో రెండు మూ డు రోజుల్లోనే వ్యాపారం బాగా పుంజుకుంది. నారాయణకాని, శ్రీపతి కాని ఊహించలేదు వ్యాపారం అంతగా పుంజుకుంటుందని.

ఆఫీసు అయిపోయాక టీ స్టాలుకు వచ్చి నారాయణతో మాట్లాడుతూ కూర్చునే వాడు శ్రీపతి. రాత్రి టీ స్టాలు కట్టేశాక శ్రీపతి ఇంటికి వచ్చేవాడు నారాయణ. ఆ రోజు ఎంత వ్యాపారం జరిగిందీ, ఎంత లాభం వచ్చే అవకాశం ఉందీ అన్నీ వివరించేవాడు శ్రీపతికి.

రెండు నెలలు గడిచేసరికల్లా ఓ పెద్ద రిఫ్రిజిరేటరు కొని టీతోపాటూ కూల్‌డ్రింక్స్, బిస్కట్లు, ఇతర తినుబండారాలుకూడా అమ్మటం ప్రారంభించాడు నారాయణ. పుంజుకుంటున్న వ్యాపారం వల్ల బాగా బిజీ అయిపోయా డతను. షాపుకూడా బాగా అలంకరించాడు.

శ్రీపతి అప్పుడప్పుడూ వచ్చి షాపు దగ్గరకు కూర్చోటం తప్ప శ్రీపతి ఇంటికి నారాయణ రావటం బాగా తగ్గిపోయింది. బిజీగా ఉన్నాడు కదా అని సరిపెట్టుకున్నాడు శ్రీపతికూడా.

"బాబూ! నారాయణ డబ్బు ఇచ్చేశాడా?" అడిగింది, అన్నం వడ్డిస్తూ శ్రీపతి తల్లి.

"ఇస్తాడు లేమ్మా!" తాపీగా అన్నాడు.

"బాగానే సంపాదిస్తున్నాడు కదా...అడిగి తీసుకో రాదూ?"

"తీసుకుంటానమ్మా!"

"ఈ సంవత్సరమైనా అరుణకు పెళ్ళి చే స్తే నీ బాధ్యత తీరిపోతుందిరా. మీ నాన్నగారే బ్రతి

ప్రశంసలు! ప్రశంసలు!! ప్రశంసలు!!!

NAVA BHARAT BOOK HOUSE
KARLMARX ROAD. VIJAYAWADA-2

శుభవార్త!
మీ అభిమానాన్ని అపారంగా చూరగొన్న నేటి అగ్రశ్రేణి నవలా రచయిత
యండమూరి వీరేంద్రనాథ్ తొలి డైరెక్ట్ నవల
రక్తసింధూరం వెల రూ 20/- జూన్ 30 విడుదల!
తులసీదళం, తులసి నవలల కోవలో అంతకు మించి సస్పెన్స్‌తో అష్టావక్ర
మొదటిభాగం, రెండవ భాగం.
...బుక్‌స్టాల్స్‌లో లభించును.
...మాసపత్రిక ఫెంటాస్టిక్ సీరియల్
...లు త్వరలో విడుదల!
...న్ను పంపిన VPP లో పంపబడును.
నమస్తే

వడ్డెర చండీదాస్ రచనలు
మానవ జీవితాన్ని పశుకామం నుంచి దివ్యరాగం వైపు మళ్ళించే రచనలు!
అనుక్షణికం-1 (ఆంధ్రజ్యోతి సీరియల్) రూ.35/-
అనుక్షణికం-2 (ఆంధ్రజ్యోతి సీరియల్) రూ.35/-
చీకట్లోంచి చీకట్లోకి (విజయ సీరియల్) రూ.15/-
(స్త్రీని ప్రధాన పాత్రగా తీసుకొని చేసిన అంతరంగ చిత్రణ)
హిమజ్వాల-1 (ఆంధ్రజ్యోతి సీరియల్) రూ.20/-
హిమజ్వాల-2 (ఆంధ్రజ్యోతి సీరియల్) రూ.25/-
హిమోహరాగిణి ______ రూ.1/-
(మార్మికంగా తాను సృష్టించిన సప్తరాగ స్వరక్షర మాలిక)
DESIRE AND LIBERATION ___ రూ.25/-
(భారతదేశంలో ఈ శతాబ్దంలో వెలువడిన రెండుమూడు నూతన మెటాఫిజిక్ దర్శనాలలో ఒకటి)
నవజ్యోతి పబ్లికేషన్స్
ఏలూరు రోడ్, విజయవాడ-2
ఫోన్: 74005

కుంటే అన్నీ ఆయనే చూసుకునేవారు" అంది గతాన్ని తల్చుకుంటూ ఆమె.

"తప్పకుండా చేద్దామమ్మా. నేనూ సంబంధాలు చూస్తూనే ఉన్నాను కదా. మన తాహతుకు తగింది దొరికితే చే సేద్దాం।"

హాలులో కూర్చుని ఏదో పుస్తకం చదువుకుంటూ వాళ్ళ మాటలు విన్న అరుణ బుగ్గలు ఎర్రబడ్డాయి.

"ఒరేయ్! నారాయణది మన కులమేనా?" మజ్జిగ పోస్తూ అడిగింది.

"ఎందుకమ్మా?!" సందేహంగా అడిగాడు.

"ఏం లేదురా...నువ్వంత సహాయం చేసి వాడిని నిలబెట్టావు కదా మన కులమే అయితే..."

ఆమె మాట పూర్తి చేయక ముందే ఆమె ఆంతర్యం అర్థమైంది శ్రీపతికి. చిన్నగా నవ్వుకున్నాడు.

ఔను. తన కా ఆలోచన రాలేదు. ఒకే కులం కాకపోయినా, నారాయణకు అరుణను ఇచ్చి పెళ్ళి చేస్తే బాగుంటుంది అనుకున్నాడు. అడిగితే కేవలం అది దృష్టిలో పెట్టుకునే తాను సహాయం చేశా ననుకుంటాడేమో. ఎన్నో సందేహాలు శ్రీపతి మనసులో. అయినా, అడగాలనే నిర్ణయించుకున్నాడు.

మరునటి రోజు ఆఫీసులో పని తొందరగా ముగించుకుని అరగంట ముందే బయలుదేరాడు శ్రీపతి నారాయణ టీ స్టాలుకు.

"రారా...ఇవాళ నేనే నీ కోసం రావాలనుకున్నా" అన్నాడు నారాయణ శ్రీపతిని చూస్తూనే.

"ఏమిటి విశేషం?"

"విశేషమే చెబుతాగా! ముందు టీ తాగు." టీ తెప్పించాడు.

"నేనూ నిన్నొకటి అడగాలని వచ్చాన్రా?" టీ తాగుతూ అన్నాడు శ్రీపతి.

ఒక్క క్షణం నారాయణ మొహం వెల వెలపోయింది. "ఏమిట్రా?"

"ముందు నువ్వే చెప్పు." శ్రీపతి.

"ఏమీ లేదురా! ఏదో నీ కారణంగా నా కాళ్ళ మీద నేను నిలబడ్డాను. వ్యాపారంలో అంతో ఇంతో సంపాదిస్తున్నాను. ఇంకా అభివృద్ధి చెయ్యాలన్న ఆలోచనా ఉంది." ఆగి శ్రీపతి మొహంలోకి చూశాడు నారాయణ.

"ఊఁ" అన్నాడు శ్రీపతి-నారాయణ ఏం చెప్పదల్చుకున్నాడో అర్థంకాక.

"పెళ్ళి చేసుకుందా మనుకుంటున్నాను." నింపాదిగా చెప్పాడు.

శ్రీపతి గుండె లయ తప్పింది. "సంబంధం చూసుకున్నావా?" అనుమానంగా అడిగాడు.

"ఆఁ. మా మామ కూతురే."

"మీ మామ కూతురా!" ఆశ్చర్యపోయాడు శ్రీపతి.

శ్రీపతి ఆశ్చర్యం గ్రహించాడు నారాయణ. "ఔన్రా...ఆ నాడు ఆయన నన్ను అన్ని మాటలు అన్నా నా బాగు కోసమే కదా? కనీసం మా అక్క ముఖం చూసి అయినా చేసుకోవాల్రా. పైగా అమ్మాయికి నగలు కాక పాతిక వేలు నగదు ఇస్తానన్నాడు. ఆ డబ్బుతో ఎదురుగా ఫాన్సీ షాపు పెట్టాలని అనుకుంటున్నా." తన ఆలోచన వివరించాడు.

నారాయణ తన మామ కూతుర్ని ఎందుకు చేసుకోవా లనుకుంటున్నాడో అర్థమైంది శ్రీపతికి. పాతిక వేలతో అన్ని అవమానాలను మరచిపోగలిన నారాయణమీద జాలి కలిగింది శ్రీపతికి.

నారాయణలో దాక్కున్న డబ్బు మనిషి కనిపించసాగాడు. నారాయణ ముఖానికి బదులు నోట్ల కాగితాలు కనిపించాయి శ్రీపతికి. వెంటనే చెల్లెలు గుర్తొచ్చింది. ఇక అడిగినా ప్రయోజనం లేదు. పాతిక వేలు తను ఎలాగూ ఇవ్వలేదు అనుకున్నాడు.

"శ్రీపతీ! నువ్వే ముందుండి పెళ్ళి జరిపించాలి. ఇంకెవరున్నార్రా నాకు."

చివరి మాట కృత్రిమంగా అనిపించినా 'సరే' అన్నాడు శ్రీపతి.

అన్నట్లుగానే శ్రీపతే ముందు నిలబడి జరిపించాడు నారాయణ పెళ్ళి. పెళ్ళయిన కొద్ది రోజులకే ఫాన్సీ షాపు తెరిచాడు నారాయణ. క్షణంకూడా తీరిక లేకుండా రెండు వ్యాపారాలూ చూసుకోవటంలో పూర్తిగా మునిగిపోయాడు. స్కూటరు కొన్నాడు. శ్రీపతి ఇంటికి రావటం పూర్తిగా మానేశాడు నారాయణ. శ్రీపతికూడా తగ్గించాడు అతని దగ్గరకు వెళ్ళటం.

పెళ్ళయి ఖర్చుల్లో ఉన్నాడు కదా డబ్బెలా అడగటం అనుకున్నాడు శ్రీపతి. ప్రతిసారీ అడగాలనుకుంటూనే అడగలేకపోయేవాడు. శ్రీపతికి డబ్బు ఇవ్వాలన్న విషయం నారాయణకు అసలు జ్ఞాపకం వచ్చేదే కాదు.

"అన్నయ్యా! నారాయణ వాళ్ళ ఫాన్సీ షాపు నుంచి నా కివి తెచ్చిపెట్టు." అడిగింది అరుణ శ్రీపతి చేతిలో ఓ చీటీ పెట్టి.

ఆ కాగితంలో పౌడరు, స్నో, కాటుక లాంటివేవో రాసి ఉన్నాయి.

"అలాగే ఆ డబ్బు విషయంకూడా అడిగేయరా...ఇంకా ఎంత కాలమని! ఇంత సంపాదిస్తూకూడా ఇవ్వటాని కేమిటో?" అంది తల్లి.

"అలాగేనమ్మా" అంటూ బయట పడ్డాడు శ్రీపతి.

"అయ్యగారు లేరండీ. ఇంటి దగ్గర ఎవరితోనో మాట్లాడుతున్నారు." చెప్పాడు శ్రీపతి చూస్తూనే నారాయణ షాపులోని గుమస్తా.

వెనుదిరిగాడు శ్రీపతి. తను వాళ్ళ ఇంటికి వెళ్ళి చాలాకాల మయిందనుకుని నారాయణ ఇంటి వైపు దారి తీశాడు శ్రీపతి.

లోపల గదిలో ఎవరితోనో మాట్లాడుతున్నాడు నారాయణ. నేరుగా లోపలికి వచ్చిన శ్రీపతి నారాయణతో మాట్లాడుతున్న వ్యక్తిని చూసి ఆశ్చర్యపోయాడు.

ఆ సమయంలో అక్కడికి శ్రీపతి రావటంతో అసౌకర్యంగా చూశాడు నారాయణ.

తేరిపార చూశాడు ఆ వ్యక్తిని శ్రీపతి. అతను దొంగతనంగా విదేశీ వస్తువుల్ని అమ్ముతూ ఉంటాడు. ఒకటి రెండు సార్లు పోలీసులు పట్టుకున్నారు కూడా.

"నారాయణా! ఇట్రా నీ కో విషయం చెప్పాలి."

"లోపల కూర్చో...వస్తాను." కాస్త చిరాగ్గా అన్నాడు నారాయణ.

"లేదురా...చాలా ముఖ్యం।"

తప్పదన్నట్లు విసుగ్గా లేచి వక్క గదిలోకి తీసుకుపోయాడు శ్రీపతిని.

"అతనిక్కడి కెందుకొచ్చాడు?" అడిగాడు శ్రీపతి.

"కాస్త పనుందిలే."

"నిజం చెప్పరా... వాడితో వ్యాపారం చెయ్యలనుకుంటున్నావా?"

"ఏం ఆ విషయాలన్నీ నీకు చెప్పాలా?" రోషంగా అన్నాడు నారాయణ.

అవాక్కయియ్యాడు శ్రీపతి ఆ సమాధానానికి. "నారాయణా! వాడు ప్రమాదకరమైన వ్యక్తి. డబ్బు సంపాదించటం మంచిదేరా. కాని, దాని కోసం అడ్డదార్లు తొక్కటమే మంచిదికాదు." అనునయంగా చెప్పాడు శ్రీపతి.

"అనవసరంగా ఈ విషయాల్లో తలెందుకు దూరుస్తావు. నీ పని నువ్వు చూసుకో!" చిరాగ్గా అని అక్కడినుంచి కదలి వెళ్ళిపోయాడు నారాయణ.

కొయ్యబారిపోయాడు శ్రీపతి. ఒకనాడు తన చేతులు పట్టుకుని అర్థించిన నారాయణ, తన సహాయంతో పైకి వచ్చిన నారాయణ ఈ రోజు ఇంత మాట అన్నాడా! ప్రతి పనిలో తన సలహా కోరిన నారాయణ ఇలా అనగలిగాడా? కోపం, బాధ సుళ్ళు తిరిగింది శ్రీపతి హృదయంతో.

మరో మాట లేకుండా మౌనంగా వచ్చేశాడు అక్కడనుండి.

×× ×× ××

గేటు కిర్రుమని చప్పుడు కావడంతో ఆలోచనల నుంచి తేరుకున్నాడు శ్రీపతి. అమ్మ, అరుణ లోపలికి వస్తున్నారు.

"ఇంకా ఇక్కడే కూర్చున్నా వే మన్నయ్యా! భోజనం చేయలా?"

"లేదమ్మా...మీ కోసమే చూస్తున్నా. ఇంత ఆలస్య మైందేం?"

"అమ్మ పురాణం వింటూ కూర్చుంది. నేనూ కూర్చుండిపోయాను."

"ఏం చెప్పా రేమిటి!" రాని నవ్వు నటిస్తూ అడిగాడు శ్రీపతి.

"ఈ ప్రపంచంలో అన్నిటికన్నా గొప్పవి సత్యం, ప్రేమ అని!"

"రెండూ తప్పమ్మా!"

"మరి?" ఒకేసారి అన్నారు అరుణ, అతని తల్లి.

"డబ్బు!" అని లోపలికి కదిలాడు శ్రీపతి. ●

